# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

గురువారం 07 డిసెంబర్ 2023 | 8 పేజీలు


## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.. 48లక్షలు

సూర్య మల్యాల



2 లో..

## ఓటమి ఎరుగని "జన" నాయకుడు

- విజయ పరంపరను కొనసాగిస్తున్న గంగుల
- వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం
- అభివృద్దే తన ధ్యేయం...



సూర్య కరీంనగర్ ప్రతినిధి




2 లో..

## భయపడం.. బాధపడం
# బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

- ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం సిరిసిల్లలో పర్యటించిన కేటీఆర్
- మరోసారి సంక్షేమానికి అభివృద్ధికి పట్టం కట్టిన సిరిసిల్ల ప్రజలకు కృతజ్ఞతలు
- అసెంబ్లీలో ప్రజల గొంతుకై నిలుస్తాం

సూర్య రాజన్న సిరిసిల్ల.

భయపడం బాధపడం అసెంబ్లీలో బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని సిరిసిల్ల ఎమ్మెల్యే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఐదవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం తొలిసారి బుధవారం సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన అభివృద్ధికి,సంక్షేమానికి (మిగతా 2లో)



## రోజు రోజుకు తగ్గుతున్న పత్తి ధరలు

- ఆందోళనలో రైతన్నలు
- ఆదుకోని సీసీఐ

సూర్య జమ్మికుంట



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పత్తి ధరలు క్రమ క్రమంగా పడిపోతున్నాయి. సీజన్ ప్రారంభంలో ఎక్కువ పలికిన పత్తి ధరలు ప్రస్తుతం తగ్గుముఖపడుతుంది. సీజన్ ప్రారంభంలో క్వింటాల్ పత్తి 7వేల ఒక వంద రూపాయలు పలకగా గడిచిన 40 రోజులలో 350 రూపాయల (మిగతా 2లో)



## అన్నదాతల్లో ఆందోళన

- ఏ షాపమో గాని ప్రతి ఏడాది తప్పని తిప్పలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

గత మూడు రోజుల నుండి వాతావరణంలో మార్పులు పక్క రాష్ట్రాల్లో అతిభీకర వర్షాలు కురుస్తుండడం. వాతావరణ శాఖ వర్షం హెచ్చరికలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది పంట చేతికందే సమయంలో ఏ శాపమే గాని అన్నదాతలకు కన్నీటి బాధలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసిన అన్నదాతలకు కష్ట ఫలం చేతికి అందుతుందా అని రైతన్నలు ఆవేదన చెందుతూనే ఉన్నారు. ప్రతి ఏడాది సాగు చేసిన పంటలు చేతికందే సమయంలో అకాల వర్షాలు, అతివృష్టి, అనావృష్టి, చీడ పురుగులు, దోమపోటు, వివిధ రీతిలో అన్నదాతలకు నష్టం జరుగుతూనే ఉంది. అయ్యో రాముడా మేము చేసిన కష్టం చేతికి అందడం (మిగతా 2లో)





# భయపడం.. బాధపడం.. బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం...

**(మొదటి పేజీ తరువాయి)**

మరోసారి పట్టం కట్టిన సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. గ్రామీణ స్థాయిలోని కార్యకర్త నుండి పట్టణంలో ఉన్న నాయకుల వరకు ప్రతి ఒక్కరు గత 100 రోజులుగా కష్టపడడం వలన ఈ గెలుపు సాధ్యమైంది అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ఫలితాల పట్ల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు నిరాశచందనవసరం లేదని ఈ సందర్భంగా కార్యకర్తలకు భరోసా నిచ్చారు. రాజకీయాల్లో గెలుపోవటములు సహజమేనని ప్రజా తీర్పును శిరసావహి స్తామన్నారు. తమ పార్టీ ఉద్యమ పార్టీ అని,ఉద్యమంలో ఎలా కలిసి పని చేసామో అలానే ఇకముందు కూడా కలిసి పనిచేస్తామని కేటీఆర్ వెల్లడించారు.



కాంగ్రెస్ పార్టీ చాలా హామీలు ఇచ్చిందని వాటిని అమలు చేయకపోతే ప్రజల గొంతుకై ప్రశ్నిస్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారు కూడా ఈరోజు కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడం పట్ల బాధపడుతున్నారన్న కేటీఆర్, ఈ ఫలితాలు ఒక చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమేనన్నారు. గతంలో తమకు రెండుసార్లు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు తమ రుణపడి ఉంటామన్న ఆయన, ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను కూడా సమర్థవంతంగా పోషిస్తామన్నారు. తెలంగాణకు ఉన్న ఒకే ఒక్క గొంతుక కేసీఆర్ అని ఒకే ఒక్క పార్టీ బి ఆర్ ఎస్ అని ఈ సందర్భంగా కేటీఆర్ వ్యాఖ్యానించారు. అలాంటి పార్టీని తెలంగాణ ప్రజలు పోగొట్టుకోరన్న విశ్వాసం తనకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు రాసి పెట్టుకున్నారని వాటిని ఒక్కొక్కటిగా అమలు చేయకపోతే ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్యలతోపాటు మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్ కోరుకంటి చందర్ పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోజు రోజుకు తగ్గుతున్న పత్తి ధరలు

**(మొదటి పేజీ తరువాయి)**

వరకు తగ్గింది. మార్కెట్లో ప్రైవేట్ ట్రేడర్స్ క్వింటాల్ పత్తికి 6750 చెల్లించారు. నిర్ణయించిన మద్దతు ధర 7020 రూపాయలు నవంబర్ 1న కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది. గడిచిన రెండు నెలలలో ప్రైవేట్ వ్యాపారులు 30 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. సీసీఐ మాత్రం కేవలం 3000 క్వింటాల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. అంతర్జాతీయ మార్కెట్లో తగ్గిన బేళ్లు, గింజల ధరల ప్రభావం పత్తి ధరలపై చూపుతుంది. సిసిఐ కొనుగోలు వేగం పెంచకపోవడంతో రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి వస్తుంది. 8 నుండి 12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే సీసీ కొనుగోలు చేస్తుంది. చలి కాలం కావడం వల్ల పత్తిలో అధిక తేమ ఉంటుంది. ఈ ఒక్క కారణంతో రిజెక్ట్ చేయడమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. చలికాలం కావడంతో తేమశాతం అటూ ఇటుగా ఉన్నా కూడా సీసీఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. గతంలో పత్తిలో తేమ శాతం అటు ఇటుగా ఉన్న సీసీఐ అధికారులు పత్తిని కొనుగోలు చేసేవారని ప్రస్తుతం సీసీఐ అధికారులు తేమ శాతాన్ని భూతద్ద%శీ%లో చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర జిల్లాలలో మాత్రం సీసీఐ అధికంగా ఎక్కువ మొత్తంలో పత్తిని కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇతర జిల్లాలలో లేని ఆంక్షలు ఇక్కడ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. ధరలు పడిపోతున్న దృష్ట్యా ఇబ్బందులు పెట్టకుండా పత్తి కొనుగోలు చేసే విధంగా ఉన్నతాధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

# ఓటమి ఎరుగని 'జన' నాయకుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఓటమి ఎరుగని జన నాయకుడుగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన విజయ పరంపరను కొనసాగిస్తున్నారు. కరీంనగర్ చరిత్రలో ఇంతవరకు ఎవరు సాధించేది ఘనతను ఎమ్మెల్యేగా నాలుగు సార్లు విజయం పొంది సాధించారు. కౌన్సిలర్ రాజకీయ ప్రవేశం చేసిన గంగుల కమలాకర్ వరుస విజయాలతో జన నీరాజనం పొందుతూ ముందుకు సాగుతున్నారు. 2000 సంవత్సరంలో మున్సిపల్ కౌన్సిలర్గా గెలుపొందిన ఆయన 23 ఏళ్లుగా ప్రజా ప్రతినిధిగా సేవలందిస్తూ ఓటమి ఎరుగని నేతగా పేరు తెచ్చుకున్నారు. 2005లో కరీంనగర్ కార్పొరేటర్గా, 2009, టీపీడీ నుండి,2014లో తెరాస నుండి విజయం సాధించి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే రెండోసారి గెలువరనే చరిత్రను తిరగ రాశారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడో సారి పోటీచేసి హాట్రిక్ విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మూడవసారి ఎమ్మెల్యేగా గెలిచిన గంగుల కమలాకర్ కు మంత్రి పదవి దక్కింది.తాజాగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో నాలుగు సారి విజయం సాధించారు. కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి తన ధ్యేయమని.. ప్రజల మధ్యనే ఉంటూ తన సేవలను అందిస్తున్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.. 48లక్షలు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం 28రోజులగాను హుండీలెక్కింపు చేపట్టారు నగదు రూ.. 48లక్షల 83వేల 262బంగారం 8 గ్రాములు వెండి 2 కిలోలు 600 గ్రాముల56విదేశీ కరెన్సీ నోట్లు భక్తులు సమర్పించుకున్నట్టు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ సూపరింటెండెంట్ సునీల్ కుమార్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ ఆలయ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల్లో ఆందోళన...

**(మొదటి పేజీ తరువాయి)**

లేదని ఎన్నిమార్లు ఆవేదన చెందిన. కన్నీరు కార్చిన. లాభం లేకుండా పోతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత మూడు నాల్గు రోజులుగా వాతావరణంలో మార్పులు పక్క రాష్ట్రాల్లో దంచి కొడుతున్న వర్షాలు,అక్కడక్కడ మోస్తారు వర్షాలు, చిరుజల్లులు, వడగండ్ల వానలు కురుస్తుండడంతో పంటలు చేతికందే సమయంలో మళ్లీ వడగండ్ల వానలు వస్థాయి ఏమోనని, అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం తడుస్తుందేమోనని బిక్కుబిక్కుమంటున్నారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోస్తే ఇబ్బందుల తప్పడం లేదని అంటున్నారు. తొందరగా కొనుగోలు కేంద్రాల్లో తూకాలు వేసి రైతులకు నష్టం వాటిల్లకుండా ఆదుకోవాలని అన్నదాతలు ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ట్రాన్స్ కో ఆఫీస్ ముందు బాధితుల ఆందోళన**

**సూర్య, హుజురాబాద్**

తమకు ఉద్యోగాలు పెట్టిస్తామని ఆశ చూపి డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బుధవారం బాధితులు మాజీ ఎల్ఎంలు ఆర్. సంపత్, ఎల్. సమ్మిరెడ్డి, రాజేష్ లు కోరారు. బుధవారం వారు ట్రాన్స్ కో డిఎం కార్యాలయం ముందు మాట్లాడుతూ ట్రాన్స్ కో డిపార్ట్ మెంట్ లో ఉద్యోగాలు పెట్టిస్తామని పలువురు వద్ద లక్షలాది రూపాయలు ఎస్ఎల్ఐ తిరుపతి రెడ్డి, జెఏవో షకీల్ లు తీసుకున్నారని అన్నారు. ఎంతకు ఉద్యోగాలు వారు పెట్టించకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, వీరిపై అధికారులు సైతం చర్యలకు ఆదేశించారని తెలిపారు. ఈనెల 7, 8



తేదీలలో వీరిపై ఎంక్వయిరీ ఉన్నందున వారు దొంగ సాక్షాలు పెట్టిస్తారని అన్నారు. విచారణకు వచ్చే అధికారులు నిజమైన బాధితుల నుండి వివరాలు తీసుకోవాలని వారు కోరారు. ఇప్పటికైనా ట్రాన్స్ కో అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు పూర్తి న్యాయం జరిగాక తిరిగి విచారణ జరపాలని వారు కోరారు.

### యువతకు ఉపాధి ఇచ్చాం...

# యువ సారధ్యానికి అవకాశం ఇస్తాం

**-నాయకత్వంలో యువతకు 66 శాతం అవకాశాలు కల్పిస్తాం**

**-ఎమ్మెల్సీ కవిత తో టీబీజీకేఎస్ నేతల భేటీ**

**-ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ సారధ్యంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య బుధవారం నాడు హైదరాబాద్ లో కవిత ని కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధత గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు, ఉద్యోగుల్లో 50 శాతం ఉన్నారు కాబట్టి తమ యూనియన్ లో యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని, 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018 లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని పేర్కొన్నారు. జాతీయ సంఘాల కారణంగా 1998 వరకు కారుణ్య నియామకాలకు గండి పడిందని అన్నారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు. సంస్థను లాభాల బాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. 1999-2000 లో లాభాల్లో కార్మికులకు కేవలం 10 శాతం వాటా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 18 శాతంగా ఉండేదని, దాన్ని కేసీఆర్ 32 శాతానికి పెంచారని వివరించారు. తద్వారా కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలియజేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 కి



పెంచామని, గతంలో సమ్మె చేస్తే సంస్థ జీతం ఇచ్చేది కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం, క్వార్టర్స్ లో నివసించే వారు బేసిక్ లో 1 శాతం సంస్థకు చెల్లించాలన్న నిబంధనను కేసీఆర్ రద్దు చేశారని, డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలన్న నిర్ణయం, కార్మికులు మెడికల్ అన్ ఫిట్ అయితే వేతన రక్షణ కల్పించడం, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షల వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని ఎమ్మెల్సీ కవిత వివరించారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**సూర్య, హుజురాబాద్**

బడుగు, బలహీన వర్గాలతో పాటు అందరి ప్రయోజనాలు ఆలోచించి రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమంతా కొనసాగించాలని అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు వేరువేరుగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వల్ల దేశంలో వచ్చిన మార్పులపై పలువురు వివరించారు. ఆయన వల్లనే సామాన్యులకు హక్కులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్



గందే రాధిక, జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఎర్ర కుమార్, సామాజిక సహాయకర్త వర్దినేని రవీందర్ రావు, కొండ్ర నరేష్, బోరగాల సారయ్య, మధుకర్ రావు, దిల్ శ్రీనివాస్, ఎర్ర రాజకుమార్, ఎర్ర రవీందర్, సొల్లు బాబు, పోడిశెట్టి వెంకట్రాజం, భీమోజు సదానందం, మేకల మల్లేశం, రొంటాల బుచ్చయ్య, మాడుగుల ఓదేలు, చందుపట్ల జనార్ధన్, పోలిశెట్టి వెంకటరాజ్యం, సదానందం లు పాల్గొన్నారు.

**కాంగ్రెస్....**

కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, పుష్పలత, ఎండి. అప్సర్, విజయేందర్, లావణ్య, సునీత, అప్పాల రఘుపతి, గాలి నరేష్, ఓదెలు, కిరణ్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి....**

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎస్సి మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య, రావుల వేణు, పల్లేని దేవేందర్ రావు, వొడ్నాల విజయ్, గంగిశెట్టి ప్రభాకర్, తూము రాజేష్, సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, శశిధర్, సబ్బనీ రమేష్, తిప్పబత్తిని రాజు, నాంపల్లి సుమన్, భాస్కర్ యాదవ్, ఆవుల సదయ్య, నాగరాజు, సమ్మయ్య, పిట్ట విజయ్, రాపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యతితులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగం రచించి ప్రజల్లో చిరస్తాయిగా నిలిచి పోయారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుక రవీందర్, మాచర్ల వినయ్,ఇప్పనపల్లి సాంబయ్య, మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్, శ్రీనివాస్,దండే కృష్ణ,పెరుమాళ్ళ గంగయ్య, రామకృష్ణ,ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, కొంకటి సందీప్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గొలిపెల్లి మోహన్, కల్లెపెల్లి కనకయ్య, కదారి రాజలింగం, కదారి శంకర్, కదారి గంగరాజు, సదానందం, సునీల్, రమేష్, అనిల్, కళ్యాణ్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేత పురుమల్ల శ్రీనివాస్ హాజరై డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్.సి సెల్ అధ్యక్షులు కొర్వి అరుణ్ కుమార్ తో పాటు పలువురు నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, పురం రాజేశం, బోనాల శ్రీనివాస్, వెన్న రాజ మల్లయ్య, ముల్కల ప్రవీణ్, కాడే శంకర్, బొబ్బిలి విక్టర్, పులి కృష్ణ, బాల భద్ర శంకర్, వంగల విద్యాసాగర్ ధర్నా సింగ్ నాగుల సతీష్ సిరిపురం నాగప్రసాద్ జాఫర్ వాసిం ఇమ్రాన్ బాబు బత్తిని చంద్రయ్య గౌడ్ పొరండ్ల రమేష్ నెల్లి నరేష్ ఫిరోజ్ నూనె గోపాల్ రెడ్డి మాలోతు మహాలక్ష్మి సిరిపురం లావణ్య శారద జ్యోతి శబనా హనీఫ్ గడప అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పారునంది జలపతి మాట్లాడుతూ సమాజంలోని ఉన్నత వర్గ ప్రజలు,అణగారిన వర్గాల ప్రజలపై తీవ్రమైన దారుణాలకు,దోపిడికి పాల్పడుతున్న సమయంలో భారతదేశంలో జన్మించిన మహొన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , ప్రజల కొరకు గొప్ప గొప్ప చదువులు చదువుకొని వారి బాగు కోసం నిరంతరం వారి యొక్క హక్కుల కోసం దళిత ఉద్యమాన్ని ప్రేరేపించడమే కాకుండా అంటరానితనం(దళితుల) రూపుమాపడానికి అనునిత్యం కృషి చేసిన గొప్ప మహనీయుడు అని అన్నారు. అంతేకాకుండా దేశంలో మహిళలు,కార్మిక హక్కులకు మద్దతు ఇవ్వడంతోపాటు స్వతంత్ర భారతదేశనికి రాజ్యాంగం రూపొందించిన వాస్తు శిల్పి అని కొనియాడారు. దేశంలో హక్కుల పోరాటంలో అనునిత్యం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ సీనియర్ నాయకులు మాతంగి లక్ష్మణ్,కనకం రాములు,బోర్ర రవన్న,కన్నం లక్ష్మణ్,కన్నం నర్సయ్య,కోయడ మురళి,అల్వాల శంకర్,కవ్వంపల్లి అంజి, కవ్వంపల్లి పద్మ,కుంభాల లత,సంగుపట్ల మల్లేశం,గూడ కమలాకర్,రాచపల్లి ప్రసాద్,అశోక్,తూర్పాటి అజయ్,రోడ్డ రమేష్,కిన్నెర అంజి,అసంపల్లి అశోక్,తాటిపల్లి బాబు,సంపత్,అల్వాల సంపత్,ఇనుకొండ సంపత్, బామండ్ల మల్లేశం, అల్వాల అనిల్, చందు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థుల ఎంపిక.

**సూర్య,కరీంనగర్ రూరల్**

ఎస్జిఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెటబాల్ పోటీలకు సెయింట్ జార్జ్- సీబీఎస్ఈ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి తెలిపారు, బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, విద్యార్థులను బాస్కెట్ బాల్ కోచ్ వెంకటేష్ ను అభినందించారు. కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ విద్యార్థులు జగిత్యాలలో జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ లో భాగంగా జరిగినటువంటి బాస్కెట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. యూ-17 విభాగంలో రిషిసహిత్(10వ), భువన్ చంద్ర(10వ) మరియు తరుణ్(9వ) విద్యార్థులు, యూ-14 విభాగం లో వరుణ్(8వ),వైష్ణవి(8వ)లు రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భార్గవ్, నిరంజన్,అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ ఇ-టెక్నోలో జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు ప్రారంభం.

**సూర్య,కరీంనగర్ రూరల్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో బుధవారం యస్.జి.యఫ్ కరీంనగర్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలు, జోనల్ పోటీలు ప్రారంభం ఎంపిక నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా?వి. నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, కార్యదర్శి జిల్లా యస్.జి.యఫ్, హనుమంత్, రూప తదీతర ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హాండ్బాల్ గురించి తెల్సుకోవాలని అందులోని అంశాలను విశ్లేషించి పాల్గొనేలా ఆసక్తిని పెంచుకోవడమే కాకుండా అందులో విజయాలను సాదించేవిధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా హ్యాండ్బాల్ ద్వారా ఎన్నో లాభాలు చేకూరుతాయని ప్రత్యేకంగా రోగనిరోధక శక్తి పెరుగుతుందని అందుకు ఉదాహరణ నేటి కాలంలో చాలా మంది వివధ రోగాల భారిన పడుతున్నారని అన్నారు. ఎంపిక పోటీలలో భాగంగా సుమారు 30 పాఠశాలల నుండి ఔత్సాహికులు పాల్గొన్నారని అండర్ 14, 17 బాలబాలికలకు వివిధ దశలల్లో పోటీలను నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆనాథ ఆశ్రమంలో వస్తువుల వితరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలాపల్లి అల్ఫోర్ పాఠశాలలో బుధవారం 3వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థి విద్యార్థులు తమవంతు సహాయంగా ఆనాథ ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు, అనాథ పిల్లలకు నిత్య అవసరాలను తమకు తోచిన విధంగా పోగుచేసిన వాటిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి శ్రీ వీరబ్రహ్మేంద్ర అనాథవృద్ధుల ఆశ్రమం, నీయే ఆర్బనైజేషన్ కరీంనగర్, మానేజర్ లకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి స్వామికి అభిషేకం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు బుధవారం స్వామి వారి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రం కావడంతో ఆలయంలో అర్చకులు గొడవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి నవ విధాల అభిషేకంలు జరిపారు సర్వాంగ సుందరంగా స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు దర్శనం ఇప్పించారు మాలదారులు భక్తులు స్వామిని భజనలతో కీర్తనలతో కొలిచారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అరవన్న ప్రసాదాన్ని అందించారు ఇందులో అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాలదారులు భక్తులు పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీపీ

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ సందర్శించారు. అక్కడి పరిసరాలు, నీటి నిర్వహణ, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మూత్రశాలలు, వంటగది, పారిశుద్ధ్యం పరిశీలించారు. అక్కడే మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షం కారణంగా వ్యాధులు అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినులు క్రమశిక్షణ తో విద్య అభ్యసించి పాఠశాలకు , తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో స్వరూప, పాఠశాల ప్రిన్సిపల్ స్వాతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్. శేఖర్ పాల్గొన్నారు.

## కొండపాకలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక గ్రామంలోని నాయకులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంను పురస్కరించుకొని ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ. సాహెబ్ హుస్సేన్, ఆవాల అరుంధతి - గిరిబాబులు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, వాటి ఫలాలను అనుభవిస్తూ నేడు గ్రామాలలో రిజర్వేషన్లు పొందుతున్న ప్రజా ప్రతినిధులు ఆయనను మర్చిపోవడం చాలా బాధాకరమని, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలు కొనసాగించే బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల నర్సయ్య, అయిందాల అరుణ్, మేడగోని సదయ్య, ఈదునూరి పైడి కుమార్, కొల్లూరి రమేష్, పానుగంటి సమ్మయ్య, ఈదునూరి లక్ష్మణ్, తోడేటి రంజీత్, జున్నుతుల మధుకర్ రెడ్డి, కత్తి కొమురయ్య, ఎం. శ్రీనివాస్, రాచపల్లి కుమార్, దాట్ల శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, ఎండి. మసూద్, గ్రామ కార్యదర్శి కే. శ్రీకాంత్ తో పాటు గ్రామ ప్రజలు, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని మిచౌంగ్ తుఫాను కష్టాలు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

వరి పంట చేతికి వచ్చే వేళ మిచౌంగ్ తుఫాన్ అన్నదాతలను కలవరపెడుతోంది. రెండు రోజుల నుండి ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుంది. పలు ప్రాంతాల్లో వరి పైరు కూడా కింద పడుతుంది. కోతలు పూర్తి అయి కల్లాల్లోనే ధాన్యం ములుగుతున్నాయి. ఇలా వర్షాలు కురిస్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని



రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ తుఫాన్ రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తుంది. వరి ధాన్యం తడవడం తో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రైతులు వరి ధాన్యం ను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు రహదారుల వెంట, కేంద్రాల వద్ద ఆరబోసి ఉంచారు. అలాగే మండలంలోని పెద్దపెల్లి, అప్పన్నపేట సొసైటీలు, ఐకేపీ ద్వారా దాన్యం తూకం వేయడం లో ఆలస్యం కావడంతో తుఫాన్తో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని రాశులుగా పోసి ఉంచారు. ఈ వర్షపు జల్లులు అంతటితో ఆగితే నష్టం స్వల్పంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. భారీ వర్షాలు కురిసినట్లు అయితే అడుగు భాగం



నుంచి ధాన్యం రాశుల లోకి నీరు చేరి నష్టపోతామని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొంత కోతకు ఉన్న వరి సైతం కింద పడి పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సన్న ధాన్యం పెట్టి నష్టాలు చవిచూసిన రైతులు ఈ తుఫానుతో పూర్తిగా ఆశలు వదులుకునే పరిస్థితులు వచ్చాయి.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 167 వ వర్ధంతి వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ నాయకులు ఆడెపు రాజు, ఎండి మునీర్, గాజనవెన సదయ్య, మాదాసు చందు, బంగారు రమేష్, అల్లం దేవేందర్, జనగామ రవి, మాదాసు సతీష్ ,రానావేన శ్రీనివాస్, చిలువేరు సంపత్, సురేష్, రాజేశం, శ్రీనివాస్, రవి ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజ్జన్న గెలుపుతో మల్లన్నకు మొక్కులు చెల్లింపు.

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాల్లో పెద్దపల్లి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో స్వామివారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యుడుగా చింతకుంట విజయ రమణారావు భారీ మెజారిటీ తో గెలవాలని ఎన్నికల ముందు మల్లికార్జున స్వామికి మొక్కుకున్నామని, ఆయన భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవడంతో బుధవారం రోజు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించామని ఆయన అన్నారు. భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన విజ్జన్నకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని మొక్కుకున్నామని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి గారు తెలంగాణ సీఎం గా ప్రమాణస్వీకారం చేయబోతున్న సందర్భంగా యాదవ మహాసభ తరపున ఆయనకు శు భాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ అధ్యక్షులు ఓదెలు యాదవ్, యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెనవేన రాజేందర్ యాదవ్, జూలపల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు దార వేణి నరసింహ యాదవ్, జగ కొమురయ్య, గుండేటి సదయ్య, ఆవుల మల్లేష్, కొప్పుల కృష్ణ యాదవ్, కొమ్ము సంపత్ యాదవ్, పాల్గొన్నారు.

## ఘన సన్మానం

**సూర్య- పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లికి విచ్చేసిన మాజీ టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు టీఎస్పీఎస్సీ సభ్యులు కారం రవీందర్ రెడ్డి ని టీఎన్జీవో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కలిసి శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. వారితో పాటు విచ్చేసిన టీఎన్జీఓ మాజీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ హమీద్ , టీఎన్జీఓ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి , ఎక్సైజ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు రాజయ్య ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు %ఱ% ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ , అసోసియేట్ అధ్యక్షులు నూగూరి సుధీర్ , ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ కొమురయ్య , అర్బన్ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి , కార్యదర్శి ప్రవీణ్ , అడ్ల పురుషోత్తం రెడ్డి మనోహర్ రెడ్డి , అక్కపల్లి ప్రేమ్ సాగర్ , కొంతం సురేష్ పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్న భోజనం విరామం అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కొవ్వొత్తులు వెలిగించి ఆయనకు అశ్రునివాళు లర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాల్యంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నత చదువులు చదివారని, ఇప్పుడు ప్రపంచమేధావిగా, భారత రాజ్యాంగ పితగా పేరు గడించారన్నారు. పాఠశాల పిల్లలు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి, ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన కోరారు. అంబేద్కర్ లాంటి మహామహులు, ప్రపంచమేధావులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారని, పిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినులు, ఎడ్ల విజయలక్ష్మి, కర్ర సమత, చెన్నూరి భారతి, విజయ్ కుమార్, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైన గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు కలెక్టర్ అభినందన....

**సూర్య-పెద్దపల్లి టౌన్**

గత నెల 3 వ తేదిన తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ లో నిర్వహించిన 5 వ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ అండ్ 2 వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ 2023 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 8 వ తరగతి విద్యార్థినులు ఎ.మహాలక్ష్మి, ఎన్. హరిణి, ఎం. అస్మిత, ఎ. అక్షర, డి. స్ఫూర్తి లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ఈ నెల 15, 16, 17 వ తేదీలలో పంజాబ్ లోని ధూరి లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి పాఠశాలకు, మన జిల్లాకు గొప్ప పేరు తీసుకునిరావాలని కోరుతూ, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను, కృషి చేసిన పి ఇ టి స్రవంతి, నవీన్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.






## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘననివాళ్ళు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి స్థానిక పెద్దపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలదండలతో ఘన నివాళులు అర్పించారు. అనంతర%శీ% వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చివరి కల బహుజనులకు రాజ్యాధికారం అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి ఓటు హక్కును వినియోగించుకొని ఒక నిరంకుశ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి మరొక ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఇలాంటి అవకాశం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బొంకురీ దుర్గయ్య, బీఎస్పీ జిల్లా మహిళ కన్వీనర్ పురెళ్ళ స్వప్న గౌడ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సతురి అనీల్, పట్టణ అధ్యక్షులు రమీళ్ల శారద, పట్టణ ఉపాధ్యక్షులు మాచర్ల బబ్లూ, పట్టణ మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్, బీసీ సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సిరవెన స్వప్న , బీఎస్పీ నాయకులు బొంకురి సాగర్, బొంకురి అన్వేష్, పల్లే ప్రశాంత్, ముదికొండ వెంకటేష్, సోహెల్, శ్రావణ్ బీఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుక..

**సూర్య-పెద్దపల్లి టౌన్**



భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా కార్యదర్శి పల్లె సదానందం, ఆనంద్ బండ, కరుణాకర్, నోనేటి వెంకటేశం సురేష్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## సి డి పి బృందం మంథని డివిజన్ లోని పలు పాఠశాల సముదాయాల పరిశీలన

**సూర్య మంథని 02**

సర్కారు బడుల ఉపాధ్యాయులు వృత్తిపరమైన అభ్యున్నతి సాధించడంపై ,తద్వారా చదువుల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు ప్రగతిని పరిశీలించేందుకు డైట్ కరీంనగర్ నుండి సిడిపి బృందం బుధవారం నాడు మంథనిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు,బాలురు ముత్తారం లోని మోడల్ స్కూల్, లక్కారం ఉన్నత పాఠశాలలను సందర్శించారు. వీరు పాఠశాలలోని ఉన్నతి కార్యక్రమ బేస్ లైన్ టెస్ట్ పేపర్స్ ను పరిశీలించి, సమ్మెటివ్ అసెస్మెంట్ పేపర్ వాల్యుయేషన్, అలాగే ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ ని ఎలా రాయాలో పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఎలా బోధిస్తున్నాడు, అలాగే ప్రతి ఉపాధ్యాయుడు రాసిన లెసన్ ప్లాన్స్ లోని స్టెప్స్ పరిశీలన, తదుపరి ప్రతి ఉపాధ్యాయునికి ఉన్నతి కార్యక్రమం పైన, పదవ తరగతి విద్యార్థులకు లక్ష్య ప్రోగ్రామ్ పైన పూర్తి అవగాహన కల్పించారు. ఈ బృందం పరిశీలనలో విషయ నిష్ణాతులు బి. ఓదెలు కుమార్, ఎండి షరీఫ్ అహమద్, వినయదర్ రాజు, రమేష్ లు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలలో పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి ,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య,జిల్లా గ్రంధాలయ శాఖ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య ముఖ్య అతిధులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక అసమానతల నిర్మూలనకు పోరాడుతూనే,అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే మహెూద్దేశంతో భారత



రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు దళిత సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతి నిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. మరోవైపు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలల్ని కాంగ్రెస్ పార్టీ నిజం చేస్తుందని తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్,గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు,వైద్య ప్రసాద్,యేల్లా లక్ష్మీనారాయణ, కాముని వనిత, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సిరిసిల్ల పట్టణ దళిత సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు రాజ్యాంగ నిర్మాతకు పూలమా లలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అట్లాడుగున ఉన్న వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాజ్యాంగాన్ని రూపొందిం చారని కానీ నేటి ప్రభుత్వాలు వాటిని ఆచరించడం లేదని దళితు లకు కేటాయించిన హక్కులను వారికే చెందే లా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రవ ంలో కత్తెర దేవదాస్ రాగుల రాములు కంసాల మల్లేశం మేకల కమలాకర్ పాల్గొన్నారు.



## శాసనసభ ఎన్నికల్లో శ్రీధర్ బాబు ని గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని శాసనసభ ఎన్నికల ఫలితాల లో రామగిరి మండలం లో శ్రీధర్ బాబు కి భారీ మెజారిటీ ఇచ్చి ఐదవసారి గెలిపించిన ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ పాద భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయతీ ల్లో ని గ్రామాలలో 5000 పైచిలుకు ఓట్ల మెజార్టీ ని అందించిన రామగిరి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, సింగరేణి కార్మికులకు, రైతులకు కాంగ్రెస్ పార్టీ తరపున– శ్రీధర్ బాబు పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేగా దుద్దిల్ల శ్రీధర్ బాబు భారీ మెజారిటీతో విజయం సాధించడానికి కృషి చేసిన రామగిరి మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండలంలోని అన్ని గ్రామ శాఖల అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు అందరికీ పేరుపేరునా శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ కాట%శీ% సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, మాజీ ఎంపీటీసీ పొన్నం రామన్న,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కండె పోషం, మండల మహిళా అధ్యక్షురాలు రాధా రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు మోత్కూరి నవీన్, గుగులోతు ప్రవీణ్, లక్ష్మణ, వెంకటరమణ, జంగపల్లి రవి, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి, ఐఎన్టీయూసీ నాయకులు సత్రం సమ్మయ్య, ఎన్.శ్రీనివాసరావు, వుయ్యాల కుమారస్వామి, డి.మంగయ్య, మడ్డి రాజుకుమార్, చంద్రశేఖర్, మేకల మారుతి, సుధాకర్, సర్వాన్ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పరంగి, కెక్కర్ల స్వరూప, భాగ్యలక్ష్మి, బర్ల లక్ష్మి, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ స్పూర్తిదాయకం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితము అందరికీ ఆదర్శమని, స్పూర్తి దాయకమని విఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.ఎన్ హనుమకుమార్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో జన్మించి ఉన్నత చదువులు చదివి, ప్రపంచంలో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ఆర్థిక స్వావలంబనం కోసం స్వదేశీ ఆర్థిక విధానాన్ని అనుసరించాలని, ఆయన స్వదేశీ ఆర్థిక విధానం గురించి విద్యార్థులకు మార్గదర్శనం చేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్, విఎస్ఆర్ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం

**సూర్య, రాయికల్**

స్వామి దింతక తోం..అయ్యప్ప దింతక తోం, స్వామి శరణం అయ్యప్ప..అయ్యప్ప శరణం స్వామియే అంటూ రాయికల్ పట్టణంలో అయ్యప్ప స్వాముల దైవనామ స్మరణ మధ్య అయ్యప్ప ఆరట్టు ఉత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.స్థానిక అయ్యప్ప దేవాలయం నుండి స్వామివారి ఉత్సవ మూర్తిని రథంపై ఎక్కించి,స్వాముల భక్తి భజనల మధ్య డీజే చెప్పుల నడుమ అయ్యప్ప స్వాముల ఊరేగింపు కన్నుల పండుగ జరిగింది. అనంతరం రాయికల్ పెద్ద చెరువు వద్ద స్వామివారికి చక్రస్నానం చేయించి,స్వాములందరూ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆరట్టు ఊరేగింపు కార్యక్రమం స్థానిక అయ్యప్ప దేవాలయం నుండి పటేల్ విగ్రహం గాంధీ చౌక్ బస్టాండ్ మీదుగా పెద్ద చెరువు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మునుగోటి సత్యనారాయణ శర్మ, సాయి సుధీర్ గురు స్వాములు సింగని రమేష్, చింతల అజయ్, భూషణ వేణి శ్రీనివాస్,బొంగోని శ్రీనివాస్,శ్రావణ్ ప్రసాద్, లింగారెడ్డి,సంతోష్,సత్యం గౌడ్,200 మంది అయ్యప్ప దీక్ష స్వాములు పాల్గొన్నారు.

## ఈటల ఆస్తులపై విచారణ జరిపించాలని ఈడీకి ఫిర్యాదు చేస్తాం

### - ఈటల దళిత బాధితుల సంఘం

**సూర్య, హుజురాబాద్**



ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ఈటల రాజేందర్ అక్రమంగా సంపాదించిన ఆస్తులపై విచారణ జరిపించాలని ఈడి, ఐటి, సిబిఐ కి ఫిర్యాదు చేస్తామని ఈటల దళిత బాధితుల సంఘం అధ్యక్షులు తిప్పారపు సంపత్ అన్నారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో ఆయన సంపాదించిన అక్రమ ఆస్తులపై విచారణ జరిపించాలని తాను మొదటి నుంచి కోరుతున్నామని అన్నారు. ఆయన మీద ప్రెస్ మీట్ పెట్టినందుకే ఆ రోజుల్లో తనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేశాడని సంపత్ అన్నారు. కిరాయి హంతకులతో నన్ను చంపడానికి ఈటల రాజేందర్ ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. హుజురాబాద్, గజ్వేల్ లో మాజీ మంత్రి ఈటల రాజేందర్ ను ఓడించడంలో తాము విజయం సాధించామని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల ఎంపీగా పోటీ చేసిన ఆయనను ఓడించడానికి అక్కడ ప్రచారం కూడా చేస్తామని అన్నారు.

## విద్యుత్ షాక్ తో బాలుని మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మహబూబ్ పురా కు చెందిన మొహమ్మద్ అయాన్ అలీ (15) బుధవారం విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. మృతుడు డెకరేషన్ పని చేస్తుంటాడు. ఈ క్రమంలో పట్టణంలో డెకరేషన్ కు వెళ్లి పని చేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు.

## కేసీఆర్ నీ కలిసిన గుంజపడుగు హరిప్రసాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎర్రవెల్లి లో ఫామ్ హౌస్ లో కేసీఆర్ ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచిన కేసీఆర్ మళ్లీ క్రియాశీలక రాజకీయాలలో తెలంగాణ ప్రజల్ని ముందుకు నడిపించాలని కోరారు.

## అంబేద్కర్ కు ఘనంగా వర్ధంతి నివాళులు

### - మంథని కోర్టు బార్ అసోసియేషన్

**సూర్య మంథని**



మంథని కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి సీనియర్ సివిల్ జడ్జి ఈ .భారతి గారు పూలమాల వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి (ఇంచార్జ్) గణేష్ గారు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తమ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సయేందర్ రెడ్డి, కార్యదర్శి విజయ్, ట్రెజరర్ బోట్ల ఆంజనేయులు, క్రీడా కార్యదర్శి కటకం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఆర్ల నాగరాజు, శ్రీహరి, సీనియర్ న్యాయవాదులు చంద్రశేఖర్, రమేష్ బాబు, శశికాంత్ కాచే, పులి అశోక్, సదన్ కుమార్, సుభాష్, షబానా పాల్గొన్నారు.



## అకాల వర్షంతో వరి పంట, వరి ధాన్యం అపార నష్టం

### - వర్షం రైతుల పాలిట శాపం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని గ్రామాలలో కష్టపడి పండించిన పంటలు కోతకు వచ్చిన సమయంలో ప్రకృతి కారణంగా ఈ సంవత్సరం కూడా రైతుల కంటనీరే మిగులుస్తుంది కనీసం పెట్టుబడి పెట్టిన వచ్చే పరిస్థితి లేదని రైతన్న లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చీడ పురుగుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ తుఫాను వర్షం కారణంగా రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షంతో మండల వ్యాప్తంగా కోతకు వచ్చిన వరి నేలకు ఒరిగింది నీళ్లు చేరాయి అలాగే ఐకెపి సెంటర్లలో కల్లాల లో ఆరబోసిన వడ్లు తడుస్తున్నాయి అనుకోకుండా వచ్చిన ఈ తుఫాను కారణంగా నష్టపోతున్నాము ప్రభుత్వం వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం వెంకటేశ్వర్లు గుండెపోటుతో బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్వల్ప అస్వస్థతకు గురైన వెంకటేశ్వర్లను వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించారు. మెరుగైన చికిత్స కోసం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు కలరు. హుజురాబాద్ ప్రాంతంలోనే టిడిపిలో సీనియర్ నాయకుడైన వెంకటేశ్వర్లకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి, దామోదర్ రెడ్డి, బోయినపల్లి రామారావు తదితరులతో మంచి అవినాభావ సంబంధం ఉండేది. ఆయన మృతి పట్ల వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గౌడ సంఘ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.




### ఆది శ్రీనివాస్ కు అండగా నిలిచిన

# మండల ప్రజలకు రుణపడి ఉంటాం

**- గెలుపు సంబరాలు జరుపుకున్న మండల కాంగ్రెస్ శ్రేణులు - మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన నాయకులు**

సూర్య చందుర్తి

జెడ్ పి టి సి నాగం కుమార్ మండల అధ్యక్షులు చింతప%శీ%టి రామస్వామి ఆధ్వర్యంలో మండల నాయకులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.. అదే విధంగా ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే గా గెలిపించడం లో చందుర్థి మండల ప్రజలు అధిక మెజారిటీ ఇచ్చినందుకు మండల ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు. గత 20 ఏళ్లుగా మన వెంట ఉండి మన కష్టసుఖాల్లో పాలుపంచుకున్న బీసీ బిడ్డను గుర్తించి గెలిపించుకునే బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు రూపంలో మీ సహకారాన్ని అందించినందుకు రుణపడి ఉన్నామన్నారు. పార్టీ కార్యకర్తలు,సీనియర్ నాయకులు,యువ నాయకులు,అభిమానులు,అన్ని వర్గాల ప్రజలు,సోషల్ మీడియా వారియర్స్ కూడా



అహర్నిశలు కష్టపడి పనిచేసి ఆది శ్రీనివాస్ గెలుపుకోసం శ్రమించిన వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో ఎప్పటిలాగే అందరితో కలిసి మండలంలో ఉన్న అన్ని గ్రామాల సమస్యల పరిష్కారం కోసం అందరం సమిష్టిగా అంకితభావంతో చేస్తామని అన్నారు.ఎలాంటి పక్షపాతం లేకుండా చక్కటి సుపరిపాలన అందించేందుకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు హార్దిక శుభాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు పులి రేణుక సత్యం,వేల్పుల వనజా దేవస్వామి,మేకల గణేష్,సర్పంచ్ లు నేతికుంట జలపతి,అంచ సుమా శ్రీహరి రెడ్డి,నాయకులు గొట్టే ప్రభాకర్,పొద్దుపొడుపు లింగా రెడ్డి,అంచ రాం రెడ్డి,ముస్కు ముకుందా రెడ్డి,ముస్కు పద్మా మల్లారెడ్డి,బొజ్జ మల్లేశ%శీ%,ధర్మపురి శ్రీనివాస్,ఇందూరి మధు,రవీందర్ రెడ్డి,పుల్కం మోహన్,ఏసు దాసు,ప్రసాద్,దూది శ్రీనివాస్, మనోహర్,గంట మల్లేశం,వేణు, అజయ్, రంజిత్,బాల్ రెడ్డి,నాగం శీను,ఆవారు రమేష్, లచ్చయ్య,సలీం,శంకర్,దశరధం, భూమేష్, రాము, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-జిల్లాపరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి**

సూర్య కోనరావుపేట

క్రీడలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి అన్నారు.కోనరావుపేట మండలంలోని తెలంగాణ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ మరిమడ్ల లో బుధవారం ఏర్పాటు చేసిన 2వ రాష్ట్ర స్థాయి గేమ్స్, స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల మానసిక, శారీరక శక్తి పెరగడంతో పాటు, సమగ్రత టీమ్ స్పిరిట్,సాంఘిక బాధ్యతను తీసుకోవడం,నాయకత్వ లక్షణాలు మెరుగు పడుతాయన్నారు.ప్రతి క్రీడాకారుడు గెలుపే లక్ష్యంగా ఆడాలన్నారు.ఏ ఆటలోనైనా గెలుపోటములు సహజమన్నారు.ఓటమి ఎదురైతే దాని నుంచే గెలుపు పాఠాలు నేర్చుకుని ముందుకు సాగాలన్నారు. ప్రతిభ చూపిన వారికి ఉన్నత విద్య, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య యాదవ్, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ రేణుక, ఆర్సీఓ వెంకన్న, ప్రిన్సిపల్ భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైతాళికుడికి ఘన నివాళులు.

సూర్య. ఇల్లంతకుంట

దళిత జాతుల వైతాళికుడు, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆనంతరం ఈ సంధర్భంగా నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దశదిశ నిర్దేశం చేసిన అంబేద్కర్ ఆశయ సాధనకు విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు మామిడి నరేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జమాల్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాసుపాక రమేష్, ఫిషరీస్ మండల అధ్యక్షుడు జెట్టి మల్లేశం, బడుగు లింగం, రమేష్, రామకృష్ణ, రవీందర్ రెడ్డి, బాబు, మధు, కుమార్, ఎలుక పవన్, ఆనంద్ ,సింహాద్రి శ్రీనివాస్ రాజు శంకర్ బాబు తదితరులున్నారు.



## జాతీయ స్థాయి ఖోఖో కోచ్ శిక్షణకు కనగర్తి వాసి ఎంపిక

సూర్య కోనరావుపేట



నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ పాటియాల (పంజాబ్) లో స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతున్న జాతీయ స్థాయి ఖోఖో కోచ్ ల శిక్షణకు కోనరావుపేట మండలం కనగర్తి కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కురుకుంట్ల రాజశేఖర్ ఏంపికయ్యారు.ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్లో పిఈటీ గా పనిచేస్తున్న రాజశేఖర్ కు ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి సమాచారం అందింది. ఎంపికైన పీఈటీలకు పంజాబ్ లో ఆరువారాల శిక్షణ ఇస్తారు.శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ అందజేస్తారు. శిక్షణానంతరం ఖోఖో టీం లను తయారు చేసి,జిల్లాలో క్రీడను అభివృద్ధి పరిచే అవకాశం కలుగుతుంది. శిక్షణకు ఎంపికైన రాజశేఖర్ ను సర్పంచ్ భారతి గ్రామస్తులు అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

సూర్య చందుర్థి

చందుర్తి మండల కేంద్రంలో జడ్పీటిసి నాగం కుమార్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహి%శీ%చారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని నిర్మించి అందరికీ పౌరహక్కులతో పాటు రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి తన ఆలోచన విధానం దోహదపడింది అన్నారు.మునుముందు ఆయన ఆశయ సాధన కోసం పౌరులంత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు పులి రేణుక సత్యం,వేల్పుల వనజా దేవస్వామి,మేకల గణేష్,సర్పంచ్ లు నేతికుంట జలపతి,అంచ సుమా శ్రీహరి రెడ్డి,నాయకులు గొట్టే ప్రభాకర్,పొద్దుపొడుపు లింగా రెడ్డి,అంచ రాం రెడ్డి,ముస్కు ముకుందా రెడ్డి,ముస్కు పద్మా మల్లారెడ్డి,బొజ్జ మల్లేశ%శీ%,ధర్మపురి శ్రీనివాస్,ఇందూరి మధు,రవీందర్ రెడ్డి,పుల్కం మోహన్,ఏసు దాసు,ప్రసాద్,దూది శ్రీనివాస్,మనోహర్,గంట మల్లేశం,వేణు,చంద్రం,అజయ్,రంజిత్,బాల్ రెడ్డి,నాగం శీను,ఆవారు రమేష్, లచ్చయ్య,సలీం,శంకర్,దశరధం, భూమేష్,రాము,తిరుపతి,పర్ష రాములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

సూర్య,కోనరావుపేట



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మండలంలోని పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మర్ధనపేట, ధర్మారం,సుద్దాల నిజామాబాద్,నిమ్మపల్లి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో మండల రైతు బంధు సమితి కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, సర్పంచులు కదిరే శ్రీనివాస్, వంశీకృష్ణారావు,ఉప్పుల దేవలక్ష్మి, ఎంపిటిసి నరసింహచారి,ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్,ఉపసర్పంచులు శ్రీనివాస్ గౌడ్,నాగరాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కోలేరు చంద్రయ్య,నాయకులు జగన్ రెడ్డి,కచ్చకాయల ఎల్లయ్య,మందాల శ్రీనివాస్, మానుక సత్యం,గొర్రె సుధాకర్, జాన్సన్, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

సూర్య, ఎల్లారెడ్డిపేట



మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో గాంధీ చౌక్ నుండి పాత బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు . టపాసులు పేల్చి సంబురాలు చేశారు. నాయకులు కార్యర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఒగ్గు బాల్ రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడడం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో 6, గ్యారంటీలు స్కీములు తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్,జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సంతోష్ గౌడ్ ,శ్రీనివాస్, గౌడ్, దీటి బాలయ్య, కొన్నె పోచయ్య, చిన్ని బాబు, అంతర్పుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో మృతదేహం లభ్యం

సూర్య వెల్గటూరు



వెల్గటూరు మండలం రాజక్కపల్లి శివార్లలోని కాలువలో దండేపల్లి మండలం ముత్యంపేటకు చెందిన నస్పూరి రాజన్న (42) మృతదేహం బుధవారం అనుమానస్పద స్థితిలో లభ్యం అయ్యింది. ఈ నెల 5 న మేకలు కోయుటకు వెల్గటూరు వెళ్లి తిరిగి రాలేదని మృతుని బామ్మర్ధి పుట్టపాక జయందర్ మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు అయింది. మృతుని ముఖం పై కారం పొడిని గుర్తించారు. తన బావ మృతికి ధర్మాజీ సత్యం, ధర్మాజీ గంగారాం లే కారణం అని మృతుని బామ్మర్ది పుట్టపాక జయందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్వేత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

సూర్య ముస్తాబాద్



అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారము రోజున చిప్పలపెల్లి గ్రామములో రాజమళ్ళు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ వర్ధంతి వేడుకల కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేపుజ్యోతి ఎల్లం, దేవయ్య, లక్ష్మి, రామచంద్రం, రాజలింగం, లక్ష్మణ్,బాపురెడ్డి,కిషన్,శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, సుమన్, హనుమయ్య,రాజయ్య,శ్రీనివాస్,సతీష్, నంది, లింగయ్య, బలకోమురయ్యా, భాస్కర్, దేవరాజు, దేవయ్య, మల్లయ్య, నర్సయ్య, చంద్రయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా

## -బహుజనుల రాజ్యాధికారం దిశగా కృషి చేస్తా - ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాలే

## - తనపై కాంగ్రెస్ చేసిన ఆరోపణపై విచారణ చేపట్టాలే - జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**సూర్య మంథని 01**

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చిన క్రమంలో నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. బుధవారం మంథనికి వచ్చిన ఆయన మంథనిలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. స్వాతంత్య్ర చరిత్రలో ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తనకు నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేశానని, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని ఆలోచనపరులు ఆశీర్వాదంతో నాలుగేండ్లు ఎమ్మెల్యేగా పని చేశానని, ఎమ్మెల్యే అంటే ప్రజలకు సేవకుడనే అర్థం చాటి చెప్పాలన్నారు.అలాగే ఈ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు చేసి చూపించానన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం పరామర్శలు, అంతిమ యాత్రల్లో పాడెలు మోసే సంస్కృతిని తీసుకువచ్చానని అన్నారు. అయితే నాటి నుంచి నేటి వరకు ఎన్నికల సమయంలో తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక ఆరోపణలు చేశారని, గత ఎన్నికల్లో రూ. 900కోట్లు సంపాదించుకున్నానని, ఈనాడు రౌడీగా గుండాగా చిత్రీకరించారని అన్నారు. ఈనాడు కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్రమంలో తనపై చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణచేసి ప్రజల ముందు ఉంచాలని, అలాగే రూ900కోట్లు వెలికితీసి ప్రజలకు పంచిపెట్టాలని ఆయన డిమాండ్‌చేశారు. డబ్బులు బయటకు తీయని పక్షంలో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ఈనాడు నియోజకవ ర్గంలోని అనేక సమస్యలను ప్రజలకు చూపించానని, భూసేకరణ, సింగరేణి ప్రభావిత గ్రామ ప్రజల సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యలను ప్రజల ముందు ఉంచానని, లద్నాపూర్ గ్రామంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పించడంలాంటి ప్రజలకు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా ఇసుక లారీలు తనవేనని ఆరోపణలుచేసిన కాంగ్రెస్ నాయకులు లారీలను ఆపుతారో లేక తనవని చూపిస్తరో చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేయాలని, పథకాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. తాము ఆశించిన విధంగా ప్రజలకు జవాబుదారీ తనంగాపని



చేయాలని ఆయన అన్నారు. తాను జెడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేసే ఆలోచనలో ఉంటే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆ ఆలోచన విరమించు కోవాలని కోరారని, అదే విధంగా నియోజకవర్గ ంలో పార్టీ కార్యకర్తల విజ్ఞప్తి మేరకు విరమించు కోవడం జరిగిందని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతోపాటు ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని అన్నారు. ఓటమికి గురయ్యామని అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని 24గంటలు రాజగృహ ఉంటుందనే విషయాన్ని మర్చి పోవద్దన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ఓటు విలువ తెలుపేందుకు కృషి చేస్తానని, మహనీయుల స్ఫూర్తి ఆలోచన విధానాలతో ముందుకు వెళ్తానన్నారు. బహుజనుల రాజ్యాధికారం కోసం పాటుపడుతానని, అదే తన ఏజెండానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అణగారిన వర్గాల దిక్సూచి అంబేద్కర్

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్సీ, ఎస్టీ, బీసీసహా అణగారిన వర్గాలకు దిక్సూచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనే లక్ష్యంగా నూతనంగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత, బడుగు, బలహీన, అగ్రవర్ణాల్లోని పేదల అభ్యున్నతి దిశగా కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచే ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని, కేసీఆర్ ప్రభుత్వమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.





# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

## - పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా బుధవారం రోజు నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ బోనగిరి శ్రీనివాస్, కార్పోరేటర్లు, ఉద్యోగులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత దేశం కోసం మరియు అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నగరంలోని కోర్టు చౌరస్తాలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తూ... నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, కంసాల శ్రీనివాస్, గంట కళ్యాణి శ్రీనివాస్, ఆకుల నర్సింగ నర్సయ్య, ఎన్ ఈ నాగమల్లేశ్వర్ రావు, డీసిపి సుభాష్, ఈఈ కిష్టప్ప, ఆర్వో ఆంజనేయులు, టీపిబిఓ శ్రీహరి, సానిటేషన్ సూపర్ వైజర్ రాజమనోహార్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



# పారమిత విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందనల వెల్లువ

**సూర్య,కరీంనగర్ రూరల్**

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ఎన్సిఎస్సి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేకంగా అభినందించారు. ఈనెల 5న జరిగిన తెలంగాణా స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన 31 వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పాఠశాలల నుంచి 131 ప్రాజెక్టులు పాల్గొనగా, పారమిత ఉన్నత పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న డి. శివచరణ్ రెడ్డి, బి. గౌరీష్ 6 వ తరగతి చదువతున్న కె. ఋగ్వేద్ లు రూపొందించిన "వెండర్స్ ఫ్రెండ్లీ వెజ్టేబుల్ కార్ట్ "లు



రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణా స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ మెంబెర్ సెక్రెటరీ మారుపాక నగేష్ పారమిత పాఠశాల ప్రాజెక్ట్ ఎంపికయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమీలా సత్పతి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను "వెండర్స్ ఫ్రెండ్లీ వెజ్టేబుల్ కార్ట్" ప్రాజెక్ట్ రివర్స్ కూలింగ్ పద్ధతి ద్వారా కూరగాయలు పండ్లను ఎక్కువ సమయం ఎలా తాజాగా ఉంచుతారు అనే వివరాలు మరియు నేటి పరిస్థితులకు అనుగుణంగా ఎలా ఉపయోగపడుతుంది తదితర విషయాల గురించి విద్యార్థులతో చర్చించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన,రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హన్మంతరావు, వి.యు.ఎం. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, గైడ్ టీచర్స్ శ్రీనాథ్, అంజన్ కుమార్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

## -రిజర్వేషన్ వివరాలు అడిగిన అధికారులు -బిల్లుల సంగతి ఏమిటి అంటున్న సర్పంచ్‌లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రస్తుత సర్పంచుల పదవీకాలం 31.01.2024 తో ముగుస్తుంది. కేసీఆర్ నూతన 2018 పంచాయతీ రాజ్ చట్టంను సర్పంచులు అమలు చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ పోటీపడి ప్రతి నెల గ్రామ గ్రామ పంచాయతీలకు జమ చేసే నిధులు వేయకపోవడంతో సర్పంచులు దివాలా తీశారు. అధికారులు పోటీపడి అభివృద్ధి పనులు చేయించారు. కానీ నిధులు వేయడంలో నిర్లక్ష్యంతో సర్పంచులు లబోదిబోమంటున్నారు. అడపా,దడపా సెంట్రల్ నిధులు పడుతున్న, రాష్ట్ర ప్రభుత్వం 14 నెలలుగా నిధులు జమ చేయడం లేదు. ఈ తరుణంలో మరో మారు ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని రాష్ట్ర ఉన్నతాధికారులు కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. 2006, 2013, 2019 సంవత్సరంలో జరిగిన సర్పంచ్,వార్డు మెంబర్ల రిజర్వేషన్ వివరాలు అందించాలని ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎంపీడీఓలకు ఉత్తర్వులు జారీ చేశారు. భారత రాజ్యాంగం లోనే ఆర్టికల్ 243 ఈ (3)(ఏ) ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి. ఆయా గ్రామాల్లో పోలింగ్ స్టేషన్ వివరాలు, సిబ్బంది ఎంత అవసరం అనే వివరాలు అడిగారు. కాగా 2018 గ్రామ పంచాయతీ చట్టం లో పది సంవత్సరాల కొరకు ఏర్పాటు చేసిన




సర్పంచ్ ల రిజర్వేషన్ మారుతుందా! లేదా! అనే అంశంపై గ్రామాలలో తీవ్ర చర్చ జరుగుతుంది. గ్రామ పంచాయతీలలో నిధులు జమ కాకపోవడంతో,ప్రస్తుత సర్పంచులు లక్షలాది రూపాయలు నష్టపోయే ప్రమాదం ఉంది.